
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగిత్యాల

జిల్లా వార్తలు

5★★

మంగళవారం 5 ఆగస్టు 2025

నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు

కోరుట్ల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ రవిందర్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని వివిధ ప్లాస్టిక్, కిరాణం దుకాణాలలో మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినయోగిస్తున్న యజమానులను గుర్తించి రూ. 21,500 జరిమానాలను విధించినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, రికార్డు అసిస్టెంట్ జగదీష్, వార్డు అధికారులు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్‌లు పాల్గొన్నారు.

సోమేశ్వర కొండపై వరద పాశం

● భక్తుల ప్రత్యేక పూజలు

7



మల్లాపూర్‌లోని సోమేశ్వరస్వామికి వరద పాశం తీసుకువస్తున్న భక్తులు

ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు

● ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల క్రైం, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 19మంది అర్జిదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్‌శాఖ మరింత చేరువ చేసే దిశగా పోలీస్ అధికారులు పనిచేయాలన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని వివరించారు.



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్ కుమార్

బల్దియాలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ

● జగిత్యాలలో మున్సిపల్ రికార్డుల పరిశీలన

● నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలపై అధికారుల ఆరా

జగిత్యాల అర్బన్, ఆగస్టు4 (ఆంధ్రజ్యోతి):జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విచారణ చేపట్టారు. 2023 సంవత్సరంలో జగిత్యాల మున్సిపాలిటీలో పలు అక్రమాలు చోటు చేసుకున్నాయని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదులు అందడంతో విచారణ చేపట్టారు. సోమవారం 18మంది అధికారులతో కూడిన బృందం విజిలెన్స్ సీఐ వరుణ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ లోని పలు శాఖలను నిశితంగా పరిశీలించారు. విచారణలో భాగంగా అధికారులు మూడేళ్లుగా వసూలు చేసిన ట్యాక్స్ వివరాలు, సెల్ఫ్ అసెస్‌మెంట్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి ప్రతి నెలా డీజిల్ ఖర్చులు, వాహనాల వివరాలు, ఇంజనీరింగ్ విభాగంలో నల్లా బిల్లుల అవకతవకలపై వివరాల గురించి మున్సిపల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వీటితో పాటు ప్రధానంగా అధికారులు టౌన్‌ప్లానింగ్ విభాగంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను పరిశీలించారు. పట్టణంలో భవనాల అనుమతులు, మొబైల్ టవర్లు, అడ్వర్టయిజ్ మెంట్ ట్యాక్స్ తదితర వివరాలపై విచారణ చేపట్టారు.



రికార్డులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

రాయితీపై వ్యవసాయ పరికరాలు

కొడిమ్యాల, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రాయితీపై యంత్ర పరికరాలు అందించనున్నట్లు ఏవో పి. జ్యోతి తెలిపారు. సోమవారం ఏవో ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ఆసక్తి గల రైతులు ఈనెల 12లోపు మండల ఏవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కొడిమ్యాల మండలానికి బ్యాటరీ ఆపరేట్ స్ప్రేయర్లు 154, క్నాపాక్స్ హాండ్ స్ప్రేయర్లు 25, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 2, బండ్ ఫార్మర్ 1, బ్రష్ కట్టర్ 2, పవర్ టిల్లర్1, రోటావేటర్లు 9, స్ట్రాబాయిలర్ 2, పవర్ వీడర్1, డిస్కోహారో ఎంబీ ప్లవ్11, పరికరాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సన్న, చిన్నకారు, ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులకు 50శాతం రాయితీ, మిగతా రైతులకు 40 రాయితీని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈనెల 12లోపు వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఏవో కోరారు.

● మల్యాల : వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రైతులకు రాయితీపై యంత్ర పరికరాలు అందిస్తామని మండల వ్యవసాయ అధికారి కె.చంద్ర దీపక్ తెలిపారు. మండలానికి బ్యాటరీ ఆపరేట్ స్ప్రేయర్-154, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్-2, బ్రష్ కట్టర్-2, పవర్‌టిల్లర్-1, రోటావేటర్-9, స్ట్రాబాయిలర్-02, పవర్‌వీడర్-1, డిస్కోహారో-11 పరికరాలు కేటాయించామని పేర్కొన్నారు. ఆసక్తి గల సన్న, చిన్న, ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కొత్త దుకాణాలు లేనట్లేనా..!



జగిత్యాల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం జిల్లాలో అదనపు మద్యం దుకాణాలకు అనుమతి ఇచ్చే అవకాశం కనిపించడం లేదు. ఇప్పటివరకు ఉన్న పాత దుకాణాలకు మాత్రమే త్వరలో టెండర్లుకోసం షెడ్యూల్ జారీ చేసేందుకు ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తోంది. సాధారణంగా ఉన్న దుకాణాల కంటే అదనంగా పెంచాలంటే కొత్త జనాభా లెక్కలు రావాల్సి ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం సగటున ప్రతి 5వేల మందికి ఒక మద్యం దుకాణం చొప్పున అధికారులు గతంలోనే పెంచారు. వాటి ప్రకారం ప్రస్తుతం జిల్లాలో 71మద్యం దుకాణాలు, 19 బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. ఇప్పుడు అదనంగా షాపులకు అనుమతి ఇవ్వకుండా ఉన్న దుకాణాలకే టెండర్లు పిలువనున్నారు.

● క్లస్టర్ పరిధిలో షాపుల మార్పు...

జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు, 385 గ్రామ పంచాయతీలున్నాయి. ఒక్కో వార్డుకు రెండు నుంచి మూడు లెక్కన కేటాయించారు. ఆయా క్లస్టర్ల పరిధిలో ఉన్న షాపులు ఏవైనా సక్రమంగా నడవడం లేదని, దరఖాస్తు చేసుకుంటే ఆ క్లస్టర్ పరిధిలోనే ఒకే స్లాబ్ విధానంఉన్న ప్రాంతానికి మద్యం షాపును మార్చుకునేందుకు అనుమతి ఇస్తారు.

జిల్లాలో క్లస్టర్ జనాభా స్లాబ్‌ను బట్టి షాపుల లైసెన్స్ ఫీజులను ఖరారు చేశారు. 5 వేల జనాభా ఉంటే రూ.50లక్షల లైసెన్సు ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. 5వేల నుంచి 10వేల జనాభా ఉన్న చోట రూ.55 లక్షలు, 10వేల నుంచి 50వేల జనాభా ఉంటే రూ.60లక్షలు చెల్లించాలి. 50వేల నుంచి లక్ష జనాభా ఉంటే రూ.65లక్షలు, జనాభా లక్షకు ఆ పైన ఉంటే రూ.కోటి లైసెన్స్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా స్లాబ్‌ల విధానం అమలు చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 71 మద్యం షాపులు ఉండగా అందులో కొన్ని షాపులు మాత్రమే పది రెట్ల రెవెన్యూ దాటాయి. మిగిలినవి ఏడెనిమిది రెట్లు మాత్రమే అమ్మకాల లక్ష్యాన్ని దాటాయి. ఇంకా నాలుగు నెలల గడువు ఉండడంతో అన్ని షాపులు పదిరెట్ల అమ్మకాలను దాటే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఏదైనా ఒక షాపులో ఆ మేరకు అమ్మకాలు జరక్కపోతే ఆ క్లస్టర్ పరిధిలో అదే స్లాబ్ విధానం ఉన్న ప్రాంతానికి మార్చుకునేందుకు అవకాశం కల్పిస్తారు.

● 2023లో 2,636 దరఖాస్తులు

రెండేళ్ల కిందట జిల్లాలోని 155 మద్యం షాపులకు టెండర్లు పిలువగా 2,636 దరఖాస్తులు వచ్చాయి. కొన్ని షాపులకు పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. జగిత్యాలరూరల్ మండలంలోని జాబితాపూర్ దుకాణానికి 80మంది పోటీ పడి దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలోనే ఈ దుకాణానికి అత్యధికంగా దరఖాస్తులు వచ్చాయి. పోటీపడిన వారిలో కొందరు ఐదారు దరఖాస్తు చేయగా డ్రాలో అవకాశం కల్పించారు.

● త్వరలో మద్యం షాపుల టెండర్ల షెడ్యూల్..

జిల్లాలో త్వరలోనే మద్యం దుకాణాల టెండర్లకు సంబంధించిన షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశం ఉంది. 2023లో ఆగస్టు 21న టెండర్లు పిలిచి డ్రా తీశారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి కొత్త షాపులు తెరిచారు. ప్రస్తుతం జిల్లాలోని 71 మద్యం షాపుల లైసెన్స్ గడువు

- మిగతా 8లో

- జనాభా లెక్కలు తేలితేనే అదనపు మద్యం షాపులు
- 2023లో ఉన్నవాటికే టెండర్లు పిలవనున్న ఎక్సైజ్ శాఖ
- దరఖాస్తు ఫీజు రూ.3 లక్షలకు పెంచే యోచన
- జిల్లాలో 71 వైన్స్, 19 బార్ అండ్ రెస్టారెంట్లు



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేయండి

● ప్రజావాణిలో కలెక్టర్‌కు మాజీ మంత్రి జీవన్‌రెడ్డి వినతి

జగిత్యాల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలోని నూకపెల్లి అర్బన్ కాలనీలో గతంలో పేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలని సోమవారం మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇప్పుడు నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లలో కోల్పోయిన లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు. జగిత్యాల పట్టణంలోని పేదలకు 17 సంవత్సరాల క్రితం 4వేల ఇళ్ళ స్థలాలను మంజూరు చేశామన్నారు. అప్పుడు 2వేల మంది లబ్ధిదారులు ఇళ్ళు నిర్మించుకోకపోవడంతో తదుపరి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ స్థలంలో డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మించిందన్నారు. దాని వల్ల 2 వేల మంది లబ్ధిదారులు రోడ్డున పడ్డారని కలెక్టర్‌కు నివేదించారు. ఇవి కాకుండా ఇందిరమ్మ కాలనీలో 1,611 మంది ఇళ్ళు వివిధ స్థాయిలో నిర్మాణంలో ఉన్నాయన్నారు. వాటిని పూర్తి చేయడానికి రూ.52 కోట్లు అవసరమవుతాయని గతంలో కలెక్టర్ ఇచ్చిన నివేదికను జీవన్‌రెడ్డి ప్రస్తావించారు. 1611 ఇళ్ళలో వంద ఇళ్ళను ఇటీవల డబుల్ బెడ్‌రూం ఇళ్ళకు మౌలిక వసతుల పేరుతో కూల్చి వేశారని కలెక్టర్‌కు వివరించారు. ఇదిలా ఉండగా ప్రజావాణి కార్యక్రమంలో జీవన్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల విషయమై వినతిపత్రం ఇచేందుకు వస్తున్నారని తెలియడంతో అనేకమంది కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. వారందరితో కలిసి ప్రజావాణి చాంబర్‌కు చేరుకున్న జీవన్‌రెడ్డి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి బండ శంకర్, మాజీ కౌన్సిలర్లు హనుమండ్ల జయశ్రీ, పిప్పరి అనిత, గాజుల రాజేందర్, ఎలిగేటి నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు రూప, తోపారపు రజనీకాంత్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్, రఘువీర్ గౌడ్, గుండా మధు, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

● జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల అర్బన్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని పలు వార్డులలో కోటి 36 లక్షల నిధులతో పలు అబివృద్ధి పనులకు భూమిపూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ పచ్చదనం, పారిశుధ్యం అబివృద్ధికి ప్రజల సహకారం అవసరమన్నారు. తెలంగాణలోని అన్ని పురపాలక సంఘాలలో జగిత్యాల మున్సిపల్‌కు అత్యధికంగా నిధులు మంజూరు అయ్యాయన్నారు. పట్టణ ప్రణాళిక మాస్టర్ ప్లాన్‌కు కొందరు కావాలని అడ్డుపడ్డారని, అభివృద్ధికి ఆటంకం కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన గోలి శ్రీనివాస్, అడువాల లక్ష్మణ్, కూసరి అనిల్, చెట్‌పెల్లి సుధాకర్, ఎంఏ ఆరీఫ్, క్యాదాసు నాగయ్య, బద్దం జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

ఎనిమిదేళ్లుగా సమస్యను పరిష్కరించడం లేదు

● కలెక్టర్ కార్యాలయం దగ్గర పడుకొని దివ్యాంగుడి నిరసన

జగిత్యాల అర్బన్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): తన ఇంటికి దారి ఇవ్వడం లేదని ఎనిమిదేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన మర్రిపెల్లి రాజు అనే దివ్యాంగుడు కలెక్టర్ కార్యాలయంలో నేలపై పడుకొని నిరసన తెలిపాడు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన రాజు మాట్లాడుతూ తన ఇంటికి దారి కోసం తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికి తన సమస్యకు పరిష్కారం చూపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు బాధితుడిని అధికారుల వద్దకు తీసుకు వెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించాడు.



నిరసన తెలుపుతున్న దివ్యాంగుడు రాజు

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

రాయికల్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సోమవారం గంగాదేవి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. పండితులు రాంగోపాల్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు కాటిపెల్లి గంగారెడ్డి, ఉత్కం సాయ గౌడ్, సామల్ల వేణు, కొమ్ముల ఆదిరెడ్డి, నీరటి శ్రీనివాస్, పోతవేణి రాజేందర్ గౌడ్, కొల్లూరు వేణు, కడార్ల చంద్రశేఖర్, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, రొట్టె శ్రీధర్, కొడిపెల్లి స్వామి రెడ్డి, చంద్రకంటి రవీందర్, నేతల పోచయ్య పాల్గొన్నారు.

'దివ్యాంగుల గర్జనను విజయవంతం చేయాలి'

బీర్‌పూర్,ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 6న నిర్వహించే దివ్యాంగుల మహా గర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగా పిలుపునిచ్చారు. సోమవారం బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో దివ్యాంగుల సంఘం నాయకులు చీర్నేని శ్రీనివాస్, శఖులాలం రాజన్నల ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 6న గిత్యాల జిల్లా కేంద్రంలో జరుగనున్న దివ్యాంగుల మహా గర్జనకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగా వస్తున్నాడని ఈ సభకు ఎమ్మార్పీఎస్ నాయకులు, దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లి అనీల్, నియోజకవర్గ కో ఇన్‌చార్జి పొడేటి సునీల్, మండల అధ్యక్షులు సుద్దాల తిరుపతి, దివ్యాంగులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కోరుట్ల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో విద్యాభ్యాసం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ మోహన్ సోమవారం తెలిపారు. కళాశాలలో సివిల్, మెకానికల్ విభాగంలో మిగిలిన అడ్మిషన్లు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఈ నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. 11వ తేదీన తుది జాబితాను ప్రకటించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. మిగితా వివరాల కోరకు 901 022 2187 నంబర్‌కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ విజయ్ మోహన్ సూచించారు.

'ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలి'

కోరుట్ల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. సోమవారం పట్టణంలోని జువ్వాడి భవనంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో అందరికి స్వేచ్ఛను కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గత ప్రభుత్వం లాగా అక్రమ అరెస్టులను చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా యూరియా కొరత లేదన్నారు. ఇప్పటికైనా ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే పని చేయాలని అన్నారు. కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి నర్సింగరావు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మల్లాపూర్ : మండలంలోని నడికుడా, మొగిలిపేట, ఓబులాపూర్, సంగేమ్ శ్రీరాంపూర్, దాంరాజుపల్లి, వాల్గొండ, మల్లాపూర్, గొర్రెపల్లి గ్రామాల్లో ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన పలు అభివృద్ధి పనులకు జువ్వాడి నర్సింగరావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత, నర్సయ్య, జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మల్లాపూర్ మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, DUVAS SHIVA KUMAR S/O. DUVAS BALRAJ, H. NO. 1-3 -445/1/F, muggu basthi, Kavadiguda, secunderabad, Gandhi nagar secunderabad, Hyderabad, (T. G), HAVE CHANGED MY NAME AS DHUBBA SHIVA KUMAR S/O. DHUBBA BALRAJ

AJK-238513

CHANGE OF NAME

★ I, URUGONDA SHEKHAR (Old Name), S/O. RAJANNA URUGONA, residing at H.No. 3-23/1, Thatipally Village, Jagtial Rural Mandal & District - 505453, hereby declare that I have updated my parents' names in my Passport No. P6904433 as follows: Father's Name: RAJANNA URUGONDA Mother's Name: RAJAGANGU URUGONDA

AJK-238514

WANTED DISTRIBUTOR

★ డీలర్స్ కావలెను: ప్రముఖ ఆటో మొబైల్ కంపెనీ వారి EV స్కూటర్ల కొరకు జిల్లా & మండల స్థాయిలో డీలర్లు కావలెను. ఆకర్షణీయమైన ఆదాయం కలదు. ఫోన్: 7607812456

AJH- 35009

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, దట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 9703618691, 99854 10640

జగిత్యాల, మెట్‌పల్లి :- సెల్ : 99854 11262

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063

పెద్దపల్లి :- 95509 00238

అప్పు చెల్లించడం లేదని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

హుజూరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ఇచ్చిన అప్పు తిరిగి చెల్లించాలని అడిగితే చంపుతానని బెదిరించడంతో మనస్థాపానికి గురైన ఓవ్యక్తి సెల్ఫీవీడియోతీసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం హుజూరాబాద్‌లో చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. హుజూరాబాద్ పట్టణానికి చెందిన పంజాల కృష్ణ తనవద్ద ఉన్న రూ.25లక్షలను వనం హరీష్ అనే వ్యాపారికి ఏడాదిన్నర క్రితం అప్పుగా ఇచ్చాడు. అప్పటినుంచి ఇప్పటివరకు డబ్బుల కోసం కృష్ణ, హరీష్ ఇంటికి వెళ్లి అడుగుతున్నా ఇవ్వడం లేదు. ఈ క్రమంలో కృష్ణ తన డబ్బులు తనకు ఇవ్వాలని హరీష్‌ను మరోసారి అడగగా హరీష్ ఇష్టాను సారంగా దూషించాడు. దీంతో మనస్థాపానికి గురై హైస్కూల్‌గ్రౌండ్‌లో సెల్ఫీ వీడియోతీసి గడ్డిమందు తాగాడు. గమనించిన స్థానికులు ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కృష్ణను మెరుగైన చికిత్స కోసం జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడి మృతి


కోట లింగయ్య(ఫైల్)

ఎలిగేడు, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ముప్పిరితోట గ్రామానికి చెందిన కోట లింగయ్య(55) తాటిచెట్టుపై నుంచి పడగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. కులవృత్తిలో భాగంగా సోమవారం కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కుతూ జారి కిందపడ్డాడు. గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు కరీంనగర్ ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉరి వేసుకొని ఒకరి ఆత్మహత్య


ఆదిరెడ్డి (ఫైల్)

మల్యాల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): లారీలు నడుపుకునే వ్యాపారంలో నష్టాలు చవిచూడడంతో మల్యాలకు చెందిన ముకుందు ఆదిరెడ్డి అలియాస్ డ్రైవర్‌రెడ్డి (59) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆదివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆదిరెడ్డికి లారీలు ఉండగా కొన్నాళ్లుగా నష్టాలు రావడంతో మానసికంగా బాధ పడుతున్నాడు. ఆదివారం రాత్రి ఇంట్లో అందరూ పడుకున్నాక సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం వేకువ జామున భార్య చూడగా వెంటనే కుటుంబసభ్యులు జగిత్యాల ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని కుమారుడు విక్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

జగిత్యాల క్రైం, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడి తీవ్రగాయాలై చికిత్సపొందుతున్న గర్వందుల శ్రీహరి గౌడ్(64) అనే వ్యక్తి సోమవారం మృతి చెందాడు. జగిత్యాలరూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన శ్రీహరిగౌడ్ శనివారం జగిత్యాలకు ద్విచక్ర వాహనంపై ఓ శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా లింగంపేట చౌరస్తాలో కిందపడి పోగా తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడు శ్రీహరి గౌడ్ భార్య రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అనుమానాస్పద మృతిపై విచారణ వేగవంతం

కరీంనగర్ క్రైం, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ బుట్టిరాజారాం కాలనీకి చెందిన ఐలవేని సంపత్(45) మృతిపై పోలీసులు విచారణ వేగవంతం చేశారు. సంపత్ జూలై 29న ఒక విందుకు హాజరయ్యేందుకు వెళ్లి అదృశ్యమయ్యాడు. ఈనెల1న బొమ్మకల్ ప్రకృతి ఆసుపత్రి సమీపంలో రోడ్డుపక్కన చెట్లపొదల మధ్యన కుళ్లిన స్థితిలో అతడి మృతదేహం లభ్యమైంది. దీంతో మృతుడి కుటుంబ సభ్యులు కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు సంపత్ అనుమానాస్పద స్థితిలో మరణించినట్లు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కాగా సంపత్ హత్యకు గురయ్యాడని పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం. సంపత్‌ను హత్య చేసింది ఆయన సమీప బంధువులని తెలుస్తోంది. పోలీసులు ఈ ఘటనపై వివరాలు వెల్లడించడంలేదు. సంపత్‌ను ఎవరు హత్య చేశారు? ఎందుకు హత్య చేశారు? అనే వివరాలు విచారణ అనంతరం వెల్లడించే అవకాశముంది.

పర్యావరణ హితం నానో యూరియా



- నేల, గాలి, నీటి కాలుష్యం నివారణ
- చీడపీడలు, తెగుళ్లు ఉధృతికి చెక్
- సంకట హరణ బీమా పాలసీ వర్తింపు
- వాడకాన్ని పెంచడానికి రైతులకు అవగాహన

మంథని, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ హితమైన నానో యూరియా రైతులకు అందుబాటులోకి వచ్చింది. సాగులో యేటా పెరుగుతున్న ఖర్చులు, ప్రకృతి ఏర్పడే ప్రతికూల పరిస్థితులు, చీడ పీడలు, తెగుళ్ళ కారణంగా తగ్గిపోతున్న పంటల దిగుబడితో రైతులు సతమతమవుతున్నారు. ఈ క్రమంలో రైతులకు సంజీవనిలా నానో యూరియా ఇటీవల అందుబాటులోకి వచ్చింది. నానో యూరియా ప్లస్ వినియోగంతో నేల, గాలి, నీటి కాలుష్యంతోపాటు పంటల సాగులో చీడ పీడల, తెగుళ్ళ ఉధృతిని తగ్గిస్తుంది. నానో యూరియా ప్లస్ జీవ సురక్షితమైన పర్యావరణానికి అనుకూలిస్తుంది. దీన్ని నిల్వ, రవాణా సులభతరం. దీన్ని వినియోగం ద్వారా రైతుల పంటలు సంకట హరణ బీమా పాలసీ పరిధిలోకి వస్తాయి. దీని ద్వారా ఏదైన విపత్కర పరిస్థితుల్లో పంట నష్ట పోతే రైతులకు బీమా ద్వారా లబ్ధి పొందే అవకాశం ఉంది. ఇటీవలనే వినియోగంలోకి వచ్చిన నానో యూరియా ప్లస్‌ను వరి, పత్తి, మొక్కజొన్న, జొన్న, చెరుకు, పప్పు దినుసులు, కూరగాయలాంటి వివిధ రకాల పంటల్లో వాడటం వలన కలిగే లాభాలు, ప్రయోజనాలు, దిగుబడి, ఖర్చుల ఆదా, కాలుష్య నివారణపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

ప్రమోజనాలు:

- నానోయూరియా ప్లస్ అనేది అన్ని పంటలకు నత్రజనిని సమర్థవంతంగా అందిస్తుంది. దీని పిచికారి పంటలలో నత్రజని లోపాలను సరి చేస్తుంది.
- దీని పిచికారి వలన ఎక్కువ పత్ర హరితం, మెరుగైన కిరణజన్య సంయోగ క్రియ సామర్థ్యంతో పంట దిగుబడి పెరుగుతుంది.
- అనుకూలమైన పరిస్థితుల్లో దీన్ని పోషక వినియోగ సామర్థ్యం 90 శాతం కంటే ఎక్కువగా ఉంటుంది.
- సాంప్రదాయ యూరియా కంటే తక్కువ ధర, రైతులకు తక్కువ ఖర్చు.

ఆకులపై పిచికారి:

- నానో యూరియా ప్లస్ ఒక ఎకరాకు 250-500 మిల్లీలీటర్లు పిచికారి చేసుకోవాలి.
- స్ప్రేయర్ రకాన్ని పంట దశను బట్టి అవసరమైన నీటి పరిమాణం మారుతుంది.
- నానో యూరియా ఎకరం పంట విస్తీరానికి 4-6 ట్యాంక్‌ల స్ప్రే ద్రావణం సరిపోతుంది.
- నానో యూరియా ప్లస్ పిచికారి మిశ్రమాన్ని తయారు చేయటానికి శుభ్రమైన నీటి ఉపయోగించాలి.

పిచికారి విధానం:

- 2-4 మిల్లీ లీటర్ల నానోయూరియా ప్లస్‌ని లీటర్ నీటిలో కలిపి ఆకులపై, శాఖీయోత్పత్తి దశలో, 20-25 రోజుల తర్వాత రెండో సారి పిచికారి చేయాలి.
- దీర్ఘ కాల, అధిక నత్రజని అవసరమయ్యే పంటలకు అదనపు నానోయూరియా పిచికారి చేసుకోవచ్చు.

ఏ పంటలకు ఏ దశల్లో పిచికారి చేయాలి..

- వరి, మొక్కజొన్న, జొన్న పంటలో పిలక దశలో మొదట, రెండోసారి పూతకు ముందు దశలో, మూడోసారి నత్రజని అవసరాన్ని బట్టి పిచికారి చేసుకోవాలి.
- పత్తి పంటలకు మొదటి దశ శాఖీయోత్పత్తి దశలో, రెండోసారి పూతకు ముందు, కాయ ఏర్పడ్డ దశలో మూడోసారి పిచికారి చేయాలి.
- పండ్లు, పూల పంటలకు నత్రజని అవసరాన్ని బట్టి పూతకంటే ముందు కాయ ఏర్పాటు దశ, కాయ ఎదిగే దశల్లో పిచికారిలు చేసుకోవాలి.

- ఉదయం లేదా సాయంత్రం వేళల్లో పిచికారి చేయాలి.
- పిచికారి చేసిన 8 గంటల లోపు వర్షం పడితే మళ్ళీ పిచికారి చేసుకోవాలి.
- 500 ఎంఎల్, ఇఫ్‌కో సహకార సంఘాలు, పీఏంకేఎస్‌కే, విక్రయ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి.

ముందు జాగ్రత్తలు:

- తయారీ తేదీ నుంచి 24 నెలల్లో ఉపయోగించాలి.
- ముఖానికి మాస్క్ ధరించాలి.
- చల్లని, పొడి ప్రదేశంలో నిల్వ చేయాలి.
- పిల్లలు, జంతువులకు దూరంగా ఉంచాలి.


రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

రూ.7700 పలికిన పత్తి ధర

జమ్మికుంట రూరల్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.7700 పలికింది. సోమవారం మార్కెట్ యార్డుకు ఇద్దరు రైతులు 15క్వింటాళ్ల విడిపత్తి విక్రయానికి తీసుకువచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలంపాట ద్వారా గరిష్ఠ ధర రూ.7700, కనిష్ఠధర రూ.7650 చెల్లించి ప్రైవేట్‌ట్రేడర్స్ కొనుగోళ్ల చేపట్టారు.

ఆలయంలో దొంగతనం

మల్యాల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాంపూర్‌లో గల వెంకటేశ్వరస్వామి ఆలయంలో దొంగతనం జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. ఆదివారం రాత్రి ఆలయంలోని రెండు హుండీలను పగులగొట్టి నగదు ఎత్తుకెళ్లినట్లు ఆలయ నిర్వాహకుడు నల్ల రాజేందర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదుచేశారు. దీంతో పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.

జగిత్యాల ఆలయంలో..

జగిత్యాల క్రైం, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని లింగంపేట శివారులో ఉన్న గంగమ్మ తల్లి ఆలయంలో సోమవారం చోరీ జరిగింది. దొంగలు ఆలయంలో ఉన్న హుండీని పగులగొట్టి నగదును దోచుకెళ్లారు. గంగపుత్ర సంఘం నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పుస్తెల తాడు చోరీ

జగిత్యాల క్రైం, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని అరవింద్ నగర్‌లో ఇంట్లో నిద్రిస్తున్న దాసరి ఈశ్వరమ్మ అనే వృద్ధురాలి మెడలో నుంచి ఓ దొంగ పుస్తెల తాడును సోమవారం తెల్లవారుజామున ఎత్తుకెళ్లాడు. ఈశ్వరమ్మ తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియనివ్యక్తి ఇంట్లోకి చొరబడి ఆమె మెడలో ఉన్న మూడు తులాల పుస్తెల తాడును అపహరించుకు వెళ్లాడు. బాధితురాలి కుమారుడు మురళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

తొగర్రాయిలో గుప్త నిధుల కోసం తవ్వకాలు

సుల్తానాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయిలోని పురాతన శివకేశవ అంజనేయ ఆలయంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిగాయి. ఈ సంఘటన నెలరోజుల క్రితం జరగగా సోమవారం విషయం వెలుగులోకి వచ్చిందని ఆలయ ధర్మకర్తలు, మాజీ సర్పంచ్ కర్క శంకర్ రెడ్డి తెలిపారు. గ్రామంలోని మానేరు వాగును ఆనుకొని ఉన్న గుదిబండ వద్ద శివ పంచాయతన ఆలయంలో ఐదు విగ్రహాలు ఉంటాయి. ఈ ఐదింటిలో కొన్ని విగ్రహాలను పెకిలించి వాటికింద గుప్తనిధుల కోసంతవ్వారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని గ్రామ పెద్దల ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఇటీవల పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని విచారించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. దర్యాప్తు చేసి నిందితులను గుర్తించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు

వీణవంక, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చల్లూరు మానేరువాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ శివరాత్రి బాపుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన సీపీ


శంకరపట్నంలో పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభిస్తున్న సీపీ గౌస్ ఆలం

శంకరపట్నం, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలంలో నూతన పోలీస్‌స్టేషన్ భవనాన్ని సోమవారం సీపీ గౌస్ ఆలం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. నూతన పోలీస్‌స్టేషన్‌లోని స్టేషన్‌హౌస్, ఆఫీసర్ రూమ్, రైటర్ రూమ్, రికార్డుల గది, రిసెప్షన్ కౌంటర్, వెయిటింగ్ హాల్ తదితర వాటిని పరిశీ లించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేశవపట్నం పోలీస్‌స్టేషన్ భవనం శిథిలావస్థకు చేరకోవడంతో పాత పోలీస్ స్టేషన్‌కు సమీపంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అద్దె భవనంలోకి మార్చినట్లు తెలిపారు. సొంత భవనం నిర్మించే వరకు అద్దె భవనంలో సేవలు కొనసాగుతాయని, మండల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. త్వరలో కొత్త పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీ మాధవి, సీఐలు కరుణాకర్, వెంకట్, నిరంజన్, ఎస్ఐలు శేఖర్‌రెడ్డి, తిరుపతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పోలీస్ డాగ్‌గా సింబా


పోలీస్ డాగ్ సింబాకు బంగారు పతకం బహూకరిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝూ

కోల్‌సిటీ, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లా మామునూరు పీటీసీలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్‌లో కాళేశ్వరం జోన్ నుంచి నార్కోటిక్ డాగ్ విభాగం పోటీలో పాల్గొని గంజాయి, మత్తు పదార్థాలను గుర్తించడంలో పోలీసు జాగిలం సింబా, డాగ్ హ్యాండ్లర్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం. వేణుగోపాల్ కృష్ణ గోల్డ్‌మెడల్ సాధించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ పోలీస్‌డాగ్‌గా సింబా ఎంపికైంది. సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝూ నార్కోటిక్ డాగ్ సింబా, డాగ్ హ్యాండ్లర్‌ను అభినందించారు. 2026ఫిబ్రవరిలో పూణేలో జరిగే నేషనల్ పోలీసు డ్యూటీమీట్‌లో పాల్గొని మరిన్నిపతకాలు సాధించాలని రాష్ట్రానికి, రామగుండం పోలీస్‌కమిషనరేట్‌కు పేరు తీసుకురావాలని తెలిపారు. మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్, పెద్దపల్లి డీసీపీ పీ కరుణాకర్, ట్రాఫిక్‌ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి సంపత్, మల్లేశం పాల్గొన్నారు.

గొర్రెల దొంగలు పట్టివేత


నిందితులను అరెస్టు చూపుతున్న పోలీసులు

కోనరావుపేట, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కోనరావుపేట మండలం నిజామాబాద్ శివారులో గొర్రెలను చోరీచేసిన దొంగలను పోలీసులు పట్టుకున్నారు. కోనరావుపేట ఎస్సై ప్రశాంత్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి సోమవారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, బెజ్జంకిమండలం కల్లేపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బండి అశోక్, కెంగర్ల చందు అనుమానాస్పదంగా వాహనంపై ప్రయాణిస్తున్న విషయాన్ని గమనించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు ఇటీవల ఇల్లంతకుంట, చందుర్తి, కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో గొర్రెలదొంగతనాలకు పాల్పడ్డట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి రెండు గొర్రెలు, రెండు గొర్రె పిల్లలు, ఒక పొట్టేలు, వారు ఉపయోగిస్తున్న ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి గురైన మొత్తం విలువ సుమారు రూ.48వేలు. అలాగే మిగిలిన గొర్రెలను పత్రి నర్సింహులు అనే వ్యక్తికి రూ.50వేలకు అమ్మి, ఆ డబ్బును ఖర్చుచేశామని నిందితులు వెల్లడించారు. ఈ దొంగతనం కేసు చేధించిన ఎస్ఐతోపాటు, కానిస్టేబుళ్ల రవి,విశాల్, జగన్‌ను చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అభినందించారు.

తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

- పురుగుల మందు డబ్బాతో ప్రజావాణికి వచ్చిన బాధిత కుటుంబం
- మందుడబ్బాను లాక్కున్న పోలీసులు

సుభాష్‌నగర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): తాము కొనుగోలు చేసిన భూమిని కొందరు కబ్జాచేశారని, వారికి వత్తాసు పలుకుతున్న తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి పురుగుల మందుడబ్బాతో వచ్చింది. అక్కడేఉన్న పోలీసులు అతడినుంచి మందు డబ్బాను లాక్కున్నారు. బాధితుడు గంగాధర మల్లేశం వివరాల ప్రకారం.. గంగాధర మండలకేంద్రానికి చెందిన గంగాధర మల్లేశం మండలంలోని సర్వే నంబరు 94లో 34గుంటల భూమిని, అదే మండలంలోని లక్ష్మీదేవిపల్లికి చెందిన ఎండీ గౌస్ నుంచి కొనుగోలు చేశాడు. ఆ భూమిని 2011 డిసెంబరు 27న తన భార్య గంగాధర శాంతమ్మ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. అప్పటి నుంచి ఆ భూమిలో కాస్తులో ఉన్నాడు. ఎండీ నజీర్ అనేవ్యక్తి అక్రమంగా తమ భూమిలో ప్రహరీ, రేకులషెడ్డు నిర్మించాడని, ఈ విషయాన్ని 2025 జూన్ 13న స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశామని తెలిపాడు. చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరగా తమను లక్ష రూపాయలు అడిగినట్లు ఆరోపించాడు. అందుకు నిరాకరించడంతో అక్షుత తమకు భూమి లేదంటూ భయభ్రాంతులను చేశారని పేర్కొన్నాడు. ఈ విషయాన్ని గతనెల 27న ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, ఎలాంటి చర్యలూ తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరాడు.


పురుగుల మందు డబ్బాతో వచ్చిన బాధితుడు గంగాధర మల్లేశం

అంతర్‌జిల్లా దొంగ అరెస్టు

- 18 తులాల బంగారం, 164 తులాల వెండి, రూ.లక్ష నగదు స్వాధీనం


స్వాధీనం చేసుకున్న బంగారు, వెండి ఆభరణాలు


దొంగలను అరెస్టు చూపుతున్న సీపీ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ పోలీస్‌కమిషనరేట్ పరిధిలోని వివిధప్రాంతాల్లో చోరీలకు పాల్పడిన అంతర్‌జిల్లా దొంగతోపాటు, దొంగిలిచిన సొత్తు కొనుగోలుచేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం సీపీ గౌస్‌ఆలం కమిషనరేట్ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి (ప్రస్తుతం ఆర్మూర్ మండలం ఏసపల్లి)కి చెందిన టేకు చిరంజీవి(22) హార్వెస్టర్‌డ్రైవర్‌గా పనిచేసేవాడు. జల్సాలకు అలవాటుపడి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో దొంగతనాలకు పథకం వేశాడు. కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలోని గ్రామాల్లో పగలంతా కారులో తిరిగి తాళంవేసి ఉన్న ఇళ్లను గుర్తించేవాడు. ఆ ఇళ్లను మరిచిపోకుండా ఉండేందుకు గూగుల్‌మ్యాప్ లోకేషన్ షేర్ చేసుకునేవాడు. అర్ధరాత్రి మ్యాప్ ద్వారా అక్కడికి చేరుకొని దొంగతనాలకు పాల్పడేవాడు. ఇలా జిల్లాలోని షానగర్, గంగిపెల్లి, పోరండ్ల, బొమ్మనపల్లి, చీమలకుంటపల్లి, వెల్చూర్‌గ్రామాల్లో ఏడు దొంగతనాలు చేశాడు. దొంగిలించిన సొత్తును చిరంజీవి తండ్రి గంగసాయి నిజామాబాద్ నందిపేటలో బంగారం దుకాణం నిర్వహిస్తున్న కొండూరు గ్రామానికి చెందిన బంగారు నర్సయ్య(44)కు విక్రయించేవాడు. ఈ కేసులో చిరంజీవితోపాటు నర్సయ్యను అరెస్టుచేసినట్లు సీపీ తెలిపారు. నిందితుడివద్ద నుంచి 18తులాల బంగారం, 164తులాలవెండి, లక్షరూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికిచెందిన కారు, మొబైల్ ఫోన్, దొంగతనాలకు ఉపయోగించిన ఇనుపరాడ్లు, గ్లౌస్‌లు, మాస్కులు సీజ్ చేశారు.

నిందితుడిని పట్టుకునేందుకు కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి ఆధ్వర్యంలో తిమ్మాపూర్ సీఐ గడ్డం సదన్‌కుమార్, సీసీఎస్ సీఐ ప్రకాష్, ఎల్ఎండీ ఎస్సై శ్రీకాంత్, క్రైం పార్టీ కానిస్టేబుల్ నరేష్, జైపాల్, సీసీఎస్ కానిస్టేబుల్ రాజశేఖర్, వేణుగోపాల్, అనిల్, అవినాష్‌తో సీపీ ప్రత్యేకటీంలను ఏర్పాటు చేశారు. రంగంలోకి దిగిన పోలీసు టీంలు దొంగతనాలు జరిగినస్థలంలో సెల్‌ఫోన్ డంపును, టోల్‌ప్లాజా సీసీకెమెరాలను పరిశీలించి చోరీలకు పాల్పడిన నిందితుడిని అరెస్టుచేశారు. నిందితుడి నుంచి 18తులాల బంగారం, 164తులాలవెండి, లక్ష రూపాయలనుస్వాధీనం చేసుకున్నారు.నిందితుడి కారు, మొబైల్‌ఫోన్, దొంగతనాలకు ఉపయోగించిన ఇనుపరాడ్లు, గ్లౌస్‌లు, మాస్కులు సీజ్‌చేశారు. ఈసందర్భంగా సిబ్బందిని సీపీ అభినందించారు. సమావేశంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, సీసీఎస్ ఏసీపీ జాన్‌నర్సింహులు, సీఐలుసదన్‌కుమార్‌ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలను ఢీకొన్న కారు

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లపల్లి వద్ద రాజీవ్ రహదారిపై సోమవారం గోదావరిఖని వైపు నుంచి అతివేగంగా వస్తున్న కారు ద్విచక్రవాహనాలను ఢీకొంది. ఈ ఘటనలో నలుగురు యువకులకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. గాయాలపాలైన యువకులను పెద్దపల్లి ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించారు. కారులోగల వ్యక్తికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. సంఘటనపై ఎలాంటి ఫిర్యాదులు రాలేదని పోలీసులు పేర్కొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

కోరుట్ల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల పట్టణ శివారులోని పశువైద్య కళాశాల సమీపంలో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో తనిఖీలు చేసి పయాజుల్ రెహమాన్ అనే వ్యక్తి ని సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. మరో వ్యక్తి పరారైనట్లు ఎస్ఐ పేర్కొన్నారు. పయాజుల్ రెహమాన్ కోరుట్ల పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన వాడిగా గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు. అతడి వద్ద 150 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయితో పాటు పయాజుల్ రెహమాన్ ఉపయోగిస్తున్న సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కోన్నాడు. మరో వ్యక్తి కోసం గాలిస్తున్నామన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్


గంజాయి విక్రయించిన వారిని అరెస్టు చూపుతున్న సీఐ మొగిలి

తంగళ్లపల్లి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండల కేంద్రంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సీఐ మొగిలి తెలిపారు. గ్రామశివారులో స్మశాన వాటిక వద్ద గంజాయి విక్రయిస్తున్న బద్దెనపల్లి గ్రామానికిచెందిన ఎండీ సాదిక్, తంగళ్లపల్లికి చెందిన రాజేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుంచి 120 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న ఎస్ఐ ఉపేంద్రచారి, యేసయ్య, రవిందర్, కానిస్టేబుల్స్ నరేందర్, ప్రశాంత్, శ్రీకాంత్, సందీప్, అబ్బాస్ ఆలీ, రామ్మోహన్‌లను సీఐ అభినందించారు.

అక్రమ ఇసుక డంపులు సీజ్

వీణవంక, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులో సర్వేనం 222గల భూమిలో అక్రమంగా నిలువచేసిన ఇసుకడంపులను రెవెన్యూ అధికారులతోకలిసి పోలీస్‌లు సీజ్ చేశారు. అక్రమంగా నిలువఉన్న 96ట్రిప్పుల ఇసుకను సీజ్‌చేసినట్టు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.


మల్లాపూర్‌లోని సోమేశ్వరస్వామికి వరద పాశం సమర్పిస్తున్న భక్తులు

సోమేశ్వర కొండపై వరద పాశం

మల్లాపూర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం సమీపంలోని సోమేశ్వర కొండపై సోమవారం వరద పాశం నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో తయారు చేసిన వరదపాశాన్ని తల పెట్టుకుని కొండపైకి తరలివచ్చారు. స్వామి వారికి పూజల అనంతరం వరదపాశాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రావణ సోమవారం సందర్భంగా సోమేశ్వర స్వామిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు చేసి రంగుల పూలతో అలంకరించి శివుడికి బిల్వపత్రిని సమర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు, మెట్‌పల్లి ఏఎంసీ చైర్మన్, నాయకులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



శుభలేఖ పంపండి..

శ్రీవారి దీవెనలు పొందండి

కరీంనగర్ కల్చరల్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): వధూవరులకు తిరుమల శ్రీవారి, అమ్మవార్ల ఆశీస్సులు అందితే అంతకంటే కావాల్సింది ఏముంటుంది.. టీటీడీ భక్తులకు ఇటువంటి అవకాశం కల్పించింది. వధూవరులు పూర్తి చిరునామాతో కూడిన వివాహ శుభలేఖను నెల రోజుల ముందు కార్యనిర్వహణాధికారి, టీటీడీ పరిపాలనా విభాగం, కేటీ రోడ్, తిరుపతి-517501 చిరునామాకు పంపాలి. అక్కడి శుద్ధ ప్రతి విభాగం వారు శ్రీవారి అక్షింతలు, కుంకుమ, కంకణాలు, వేంకటేశ్వర స్వామి- పద్మావతి అమ్మవార్ల ఫొటోలతో కూడిన పత్రిక, కల్యాణ సంస్కృతి పుస్తకాన్ని శుభలేఖను పంపించిన వారి అడ్రస్‌కు పంపుతారు.



రాజన్న ఆలయంలో శ్రావణ శోభ

దర్శించుకున్న 50 వేల మంది భక్తులు

వేములవాడ కల్చరల్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం రెండవ సోమవారం సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి ఆలయం భక్తజన సంద్రంగా మారింది. సుమారుగా 50 వేల మంది వరకు భక్తులు తరలివచ్చి శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుంటున్నట్లు ఆలయాధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులు తెల్లవారుజామున ధర్మగుండంలో స్నానాలు ఆచరించి కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకుని కోడెమొక్కు, ధర్మ దర్శనం క్యూలైన్‌లలో బారులు తీరారు. కోడెమొక్కు చెల్లించుకునేందుకు భక్తులు సుమారుగా నాలుగు గంటల పాటు క్యూలైన్‌లో నిరీక్షించినట్లు తెలిపారు. మహిళలు శ్రీరాజరాజేశ్వరీ దేవి అమ్మవారికి నూతన వస్త్రాలు అందజేసి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం ముందు రావి చెట్టు కింద దీపాలు వెలిగించి పిల్లపాపలు, పాడిపంటలు చల్లంగా ఉండేలా దీవించమని ప్రార్థించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో రాధా బాయి ఆధ్వర్యంలో ఏఈవోలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, అశోక్‌కుమార్‌లు అధికారులు శ్రీనివాసచారి, రాజేందర్, నరేందర్ క్యూలైన్‌లు త్వరితగతిన కదిలేలా చర్యలు చేపట్టారు.



ఘనంగా మహాలింగార్చన

శ్రావణ మాసం రెండో సోమవారం సందర్భంగా రాజరాజేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు ఉదయం ప్రత్యేక పూజలు చేపట్టారు. స్వామివారికి ఉదయం 5.30 గంటల నుంచి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం వేదమంత్రోచ్ఛరణ మధ్య ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు స్వామివారి కల్యాణ మంటపంలో మహా లింగార్చన చేపట్టారు. దీపాలను లింగాకారంలో వెలిగించిన భక్తులు మొక్కులు చెల్లించకున్నారు.

ధర్మపురిలో ప్రత్యేక పూజలు


ధర్మపురి గోదావరిలో భక్తుల పుణ్యస్నానాలు

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలో సోమవారం శ్రావణ సందడి నెలకొంది. లక్ష్మీనరసింహస్వామి, అనుబంధ అక్కపెల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వేద పండితులు, అర్చకులు శివాలయాల్లో స్వామి వారలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, అన్నపూజ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తలు, సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు. ఆలయ వేద పండితులు పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, బూస ప్రవీణ్ కుమార్, జన్మంచి శ్రీనివాస్, ద్యావళ్ల విశ్వనాథశర్మ, సాయికుమార్ పాల్గొన్నారు.

కోటిలింగాలలో...

వెల్గటూర్: వెల్గటూర్ మండలంలోని కోటిలింగాలలో సోమవారం శ్రావణ సందడి నెలకొన్నది. కోటిలింగాల గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు కోటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామి వారికి అర్చనలు, అభిషేకాదులు నిర్వహించారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి వారిని ఆశీర్వదించారు.

చక్కని మొక్కల బడి

- మొక్కలు నాటిస్తూ.. మార్కులు వేస్తూ ప్రోత్సాహం
- బడి సంచి భారం తగ్గించేందుకు చర్యలు
- ఒద్యారం పాఠశాలలో నూతన ఒరవడి


ఆహ్లాదకరంగా పాఠశాల ఆవరణ



గంగాధర, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): గంగాధర మండలం ఒద్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకర వాతావరణంలో ఉంటుంది. ఎటు చూసినా మొక్కలే కనిపిస్తాయి. పాఠశాల ప్రారంభం కాగానే విద్యార్థులు వచ్చి బ్యాగులు తరగతి గదిలో పెట్టి మొక్కల వద్దకు వెళతారు. ఎందుకంటే వాటిని విద్యార్థులే నాటారు. వాటి సంరక్షణ బాధ్యత వారిదే.. మొక్కలు నాటి సంరక్షించినందుకు వారికి ఉపాధ్యాయులు మార్కులు వేస్తారు. ఆ పాఠశాల విద్యార్థులకు పాఠశాల బ్యాగు భారం తగ్గింది. నిబంధనలు అనుసరించి బ్యాగు బరువును పరిమితం చేసేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రావు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆయనకు ప్రభుత్వం ఇన్‌చార్జి ఎంఈవోగా బాధ్యతలు అప్పజెప్పడంతో మండల వ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

మొక్కలు నాటి.. సంరక్షించి..

ఒద్యారం పాఠశాలలో విద్యార్థులతో మొక్కలు నాటిస్తున్నారు. వాటి సంరక్షణ బాధ్యతలు వారికే అప్పజెప్పి అందుకు మార్కులు వేస్తున్నారు. దీంతో విద్యార్థులు మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ చూపి వాటిని సంరక్షిస్తున్నారు. మూడేళ్ల క్రితం పాఠశాల ఆవరణలో 30 మొక్కలుండేవి. ప్రస్తుతం 280కి చేరింది. పాఠశాలలో ఆరవ తరగతిలో చేరిన ప్రతి విద్యార్థి పండ్ల మొక్కను నాటాల్సి ఉంటుంది. ఆ మొక్క శాస్త్రీయ నామం, విద్యార్థి పేరు, తరగతి, నాటిన సంవత్సరం వంటి వివరాలు నమోదు చేస్తున్నారు. ఆలా నాటిన ప్రతి విద్యార్థికి సంవత్సరంలో అన్ని సబ్జెక్టులకు కలిపి 10 మార్కులు కలుపుతూ ప్రోత్సహిస్తున్నారు. ప్రతి శనివారం నోబ్యాగ్ డే అమలు చేస్తున్నారు. నాలుగవ శనివారం సందేశాత్మక చలన చిత్రాలు ప్రదర్శిస్తున్నారు. ఉపాధ్యాయులు కృషితో ఈ పాఠశాలలో చదివిన తొమ్మిదో తరగతి విద్యార్థిని సహస్ర ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌నకు ఎంపికైంది.

రెండేళ్లుగా మొక్కలను పెంచుతున్న..

శాన్వి, ఎనిమిదో తరగతి



పాఠశాలలో చేరినప్పుడు జామ మొక్కలను నాటాను. ఆరో తరగతిలో నాటిన మొక్కకు నిత్యం పాఠశాల ఆటల పీరి యడ్, విరామ సమయంలో నీరు పోస్తూ, పిచ్చి మొక్కలను తొలగిస్తున్నాను. మొక్కను నాటిన సంవత్సరం, ఎవ్వరు నాటింది, ఏ రకం మొక్క నాటారనేది ఉపాధ్యాయులు ఒక స్టిక్కర్‌లో వివరాలను నమోదు చేస్తారు. దానిని మొక్కకు కట్టిస్తున్నారు స్కాన్ చేయగానే వివరాలు మొత్తం ఆన్‌లైన్‌లో కనిపిస్తున్నాయి.

బ్యాగు బరువు తగ్గింది

శ్రావ్య, ఎనిమిదో తరగతి



గతంలో బడి బ్యాగు నిండా పుస్తకాలతో భారంగా ఉండే ది. ఈ విద్యాసంవత్సరం నుంచి పాఠశాల ఉపాధ్యాయులు బ్యాగు బరువును తగ్గించారు. దీంతో మెడ నొప్పి, నడుం నొప్పి పోయింది. అవసరం లేని పుస్తకాలు, నోటుబుక్స్ పాఠ శాల డెస్క్‌లో దాచిపెట్టుకుంటున్నాను.

'విద్యావాహిని'తో రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు

ఇన్‌చార్జి ఎంఈవోగా ఉన్న ప్రభాకర్‌రావు ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యావాహిని పేరుతో ప్రత్యేకంగా వాహనాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలపై మండల వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేశారు. ఆయన కృషి ఫలించి మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వం పాఠశాలల్లో 629 మంది విద్యార్థులు చేరారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభాకర్‌రావును అభినందించారు.


పుస్తకాల సంచిని తూకం వేయిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రావు

విద్యార్థుల ఇబ్బందిని గమనించి..

ఒద్యారం పాఠశాలలో ప్రస్తుతం 97 మంది విద్యార్థులు చదువుతున్నారు. వారందరూ కిలోల కొద్దీ బరువున్న పుస్తకాల సంచిని మోయలేక ఇబ్బందిపడేవారు.. చిన్న తరగతుల నుండి పెద్ద తరగతుల వరకు బరువైన బ్యాగులను మోయలేక పోయేవారు. గమనించిన ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రావు పుస్తకాల సంచి బరువును తగ్గించేందుకు చర్యలు తీసుకున్నారు. అవసరమున్న పుస్తకాలను ఇంటికి తీసుకెళ్లేలా.. మిగతావి పాఠశాలలోని డెస్కుల్లో పెట్టుకునేందుకు చర్యలు తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం స్కూల్ బ్యాగ్ ఐదు కిలోలు మించి ఉండకూడదు. ప్రతి విద్యార్థి బ్యాగును తూకం వేయించి నిబంధనల మేరకు బరువు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభాకర్‌రావు ఇన్‌చార్జి ఎంఈవోగా బాధ్యతలు నిర్వహిస్తుండడంతో గంగాధర మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల్లో పుస్తకాల సంచుల బరువు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభాకర్‌రావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ విధానంతో ప్రస్తుతం విద్యార్థులకు బ్యాగు బరువు తగ్గి శారీరకంగా ఉపసమనం లభించింది.


పచ్చని చెట్లతో పాఠశాల ఆవరణ

కార్యాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయం ప్రారంభం


కరీంనగర్‌లో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ అర్బన్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రారంభించిన కార్యాలయాన్ని వినియోగించుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ మంకమ్మతోటలోని పొన్నం కాంప్లెక్స్‌లో మంత్రి సోమవారం క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో హుస్నాబాద్ శాసనసభ్యుడిగా, కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడిగా లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. కార్యాలయంలో ఆర్జీలు, విజ్ఞాపన పత్రాలు, సీఎం సహాయనిధి, ఇతర దరఖాస్తుల స్వీకరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారం అందుబాటులో ఉంటుం దన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, నాయకులు ఆకారపు భాస్కర్‌రెడ్డి, పడాల రాహుల్, గడ్డం విలాస్‌రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, పులి ఆంజనేయులుగౌడ్, కర్ర సత్య ప్రసన్నరెడ్డి, మడుపు మోహన్, మల్యాల సుజిత్, ఎండీ తాజ్, శ్రావణ్ నాయక్, బోనాల శ్రీనివాస్, కంకణాల అనిల్‌కుమార్, ఎస్ఏ మోసీన్, ముద్దం తిరుపతి, ఎస్ఎల్ గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్, ఆకుల ప్రకాష్, పడిశెట్టి భూమయ్య, కట్ల సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థులను సన్నద్ధం చేయాలి

పోటీపరీక్షల్లో రాణించేలా

గురుకుల సొసైటీ కార్యదర్శి అలుగు వర్షిణి

చొప్పదండి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): రాబోయే ఎన్‌డీఏ, ఐఐటీ, జేఈఈ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ కార్యదర్శి అలుగు వర్షిణి అన్నారు. సోమవారం మండలంలోని రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్‌స్కూల్‌ను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్నిచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎన్‌డీఏ పోటీ పరీక్షలకు విద్యార్థులు అర్హత సాధించేలా ప్రత్యేక శిక్షణకు చొరవచూపాలని అన్నారు. ఎన్‌డీఏ శిక్షణకు సంబంధించిన, వ్యాయామ, యోగా, డ్రిల్, రన్నింగ్, వివిధ క్రీడాఅంశాలను పరిశీలించారు. కోచ్‌లు, ఆర్మీ సిబ్బందితో మాట్లాడి పలుసూచనలు చేశారు. ఆమెవెంట స్పెషల్ ఆఫీసర్ ఎం భీమయ్య, ప్రిన్సిపాల్ జి కాళహస్తి, వైస్ ప్రిన్సిపాల్స్ కె శ్రీనివాస్, సీహెచ్ ప్రమోద్, సూపరింటెండెంట్ జె రమేష్, ఆర్మీసిబ్బంది, కోచ్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సైనిక్ స్కూల్‌ను పరిశీలిస్తున్న అలుగు వర్షిణి

బీఆర్ఎస్ చలో కన్నెపల్లి

కాళేశ్వరం పాపాల చిట్టాను డైవర్ట్ చేసేందుకే

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్


మాట్లాడుతున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

తిమ్మాపూర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన పాపాల చిట్టా బయటపడుతుండటంతో దాన్ని డైవర్ట్ చేసేందుకే బీఆర్ఎస్ చలో కన్నెపల్లి కార్యక్రమం చేపట్టిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ విమర్శించారు. సోమవారం కరీంనరగ్ జిల్లా అలుగునూర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం కమిషన్ నివేదికలో బీఆర్ఎస్ చేసిన పాపాల చిట్టా బయటపడిందన్నారు. మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు యదార్థముందన్నారు. కవిత తన సోదరిలాంటిదని, ఇంటి గుట్టు అంత బయటపెట్టిందని అన్నారు. వారి కుటుంబంలో అనేక సమస్యలు ఉన్నాయని, అవి వారి వ్యక్తిగత విషయమని తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై కేబినెట్‌లో చర్చిస్తా మన్నారు. వారు చేసిన పాపాలను త్వరలో ప్రజల ముందు పెడతామన్నారు. రాష్ట్రం ప్రభుత్వం రాజ్యాంగ పరంగా, చట్ట పరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ కోసం చట్టం చేసి కేంద్రానికి పంపించామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రిజరేషన్లు అమలు చేసి నిర్వహిస్తామని తెలిపారు.

మూడేళ్ల జైలు శిక్ష

జాగృతి మ్యాక్స్ పాలకవర్గానికి

సిరిసిల్ల క్రైం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): నేత కార్మికులను, మరో వైపు ప్రభుత్వాన్ని మోసం చేసిన సిరిసిల్ల పట్టణంలోని జాగృతి మ్యాక్స్ పాలకవర్గానికి కోర్టు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. సొసైటీ అధ్యక్షుడు కొండ బత్తిని మల్లేశం, ఉపాధ్యక్షులు బొల్లబత్తి లక్ష్మీనారాయణ, కార్యదర్శి కట్ల శ్రీనివాస్, డైరెక్టర్‌లు చింతకింది సత్యం, బొడ్డు గోపాల్‌లకు మూడేళ్ల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 5వేల జరిమానా విధిస్తూ సిరిసి ల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించారని సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ తెలిపారు.



సిరిసిల్లలో నేత కార్మికులకు పనికల్పించి ఆదుకోవాలని జాగృతి మ్యాక్ సొసైటీకి ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈ పాలకవర్గం నిబంధనలకు విరుద్ధంగా స్థానిక నేతకార్మికులతో బట్టలను నేయించకుండా బయట నుంచి కొనుగోలు చేసి ప్రభుత్వానికి విక్రయిస్తున్నారు. ఇందులో భాగంగా చేనేత, జౌళిశాఖ ఏడి అశోక్‌రావు మే 29, 2017న గోదాంలో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ. 13లక్షల సరుకు ను సీజ్ చేశారు. జాగృతి మ్యాక్ సొసైటీ సభ్యులు అధిక లాభాలు పొందాలని ఓ వైపు ప్రభుత్వాన్ని మరోవైపు నేత కార్మికులను మోసం చేయడంతో గమనించిన ఏడీ సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అప్పటి ఎస్ఐ రవి కేసు నమోదుచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సిఎంఎస్ ఎస్ఐ శ్రావణ్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ నరేశ్ 10మంది సాక్షులను కోర్టులో హాజరు పరచగా పిపి సందీప్ వాదనలు వినిపించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నేరస్థులకు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ. 5వేల జరిమానా విధించారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు కొత్తపల్లి విద్యార్థులు

భగత్‌నగర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి జూడో పోటీలకు కొత్తపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన నాగ శరణ్య, అంజలి, వర్షిని, సుశాంత్, ఇర్ఫాన్, ఎస్.శివ వివిధ విభాగాల్లో పాల్గొంటారని పాఠశాల హెచ్ఎం పద్మశ్రీ తెలిపారు. గత నెల 27న కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కొత్తపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, హెచ్ఎం, పీడీ ఎల్.వెంకటరమణ, ఉపాధ్యాయులు విద్యాసాగర్‌రావు, జూడో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వినయ్, దామోదర్, ఉపాధ్యాయులు అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న సిబ్బంది

రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరత

●డిప్యూటీ తహసీల్దార్ పోస్టు ఖాళీ ● డిప్యూటేషన్‌పై సీనియర్ అసిస్టెంట్, అటెండర్లు ●సకాలంలో సేవలు అందక ప్రజల ఇక్కట్లు●పట్టించుకోని ఉన్నతాధికారులు

గొల్లపల్లి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : గొల్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరతతో మండల వాసులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. అరకొర సిబ్బందితో ప్రజలకు అత్తెసరు సేవలందుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. చిన్న పనికి సైతం రోజుల తరబడి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు తప్పడం లేదు. వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే ప్రజలు, భూసమస్యల పరిష్కారం కోసం వచ్చే రైతులు సకాలంలో రెవెన్యూ సేవలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



గొల్లపల్లి తహసీల్దార్ కార్యాలయం

●కలెక్టరేట్‌కు డిప్యూటేషన్లు

తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అందుబాటులో లేనప్పుడు రెవెన్యూ పనులు చక్కబెట్టాల్సిన డిప్యూటీ తహసీల్దార్ పోస్ట్ రెండు నెల లుగా ఖాళీగా ఉంది. ఇటీవల తహసీల్దార్ వరందన్ అనారోగ్యంతో సెలవులో ఉండగా మూడు రోజులు భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన దాఖలాలు ఉన్నాయి. సీనియర్ అసిస్టెంట్ పోస్ట్ సైతం ఖాళీగానే ఉంది. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్‌ను కలెక్టరేట్‌కు డిప్యూటేషన్‌పై పంపడంతో ప్రస్తుతం ఖాళీ అయింది. తహసీల్దార్ కార్యాల యంలో ఉన్న ముగ్గురు అటెండర్లను కలెక్టరేట్‌కు డిప్యూటేషన్ వేశారు. దీంతో అటెండర్లు లేక కార్యాలయ అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.

●ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం

మండలంలో మొత్తం 27 గ్రామ పంచాయతీలు ఉండగా, 60 వేల పై చిలుకు జనాభా ఉంది. ప్రస్తుతం కళాశాలల్లో ప్రవేశాలు జరుగుతున్న నేపథ్యంలో వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయానికి వచ్చే విద్యార్థులకు ఖాళీ కుర్చీలు దర్శనమివ్వడంతో రోజుల తరబడి ప్రదక్షిణలు తప్పడం లేదు. వానాకాలం పంటల సాగు ఊపందు కున్న క్రమంలో పంట రుణాల కోసం అవసరమైన ధ్రువీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే రైతులకు నిరాశే ఎదురవుతోంది.

●భూభారతి దరఖాస్తుల పరిశీలన జాప్యం

ఇటీవల కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సందర్భంలో ఈనెల 14 లోపు భూభారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో మూడున్నర వేలకుపైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఉన్న అరకొర సిబ్బందితో గడువులోగా పూర్తి చేయడం ఎలా అని సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు డిప్యూటీ తహసీల్దార్‌ను, సరిపడా సిబ్బందిని నియమించాలని మండల వాసులు కోరుతున్నారు.

సిబ్బంది కొరత వాస్తవమే..
-వరందన్, తహసీల్దార్

కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ బదిలీపై వెళ్లినప్పటి నుంచి ఇక్కడ మరో డీటీని నియమించ లేదు. ఉన్న సిబ్బందితో వెళ్లదీసు కుంటున్నాం. సీనియర్ అసిస్టెంట్ పోస్ట్, అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సిబ్బంది కొరత తీవ్రంగా వెంటాడుతోంది. ఉన్న సిబ్బందితో సాధ్యమైనంత మేర ప్రజలకు సకాలంలో రెవెన్యూ సేవలను అందించడానికి ప్రయత్నిస్తున్నాం.

‘ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నిబంధనలు పాటించాలి’

రాయికల్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని రాయికల్ మున్సిపల్ మేనేజర్ వెంకటి అన్నారు. రాయికల్ పట్టణంలోని 1, 2, 8, 9, 10, 12వ వార్డులలో, మండలంలోని మైతాపూర్ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేసి, ఆన్‌లైన్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అలాగే మండలం లోని భూపతిపూర్‌లో బొల్లె చిన్నయ్య, గుండోజి రాజేందర్ ఇళ్లకు మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జక్కుల సాగర్‌లు భూమిపూజ చేశారు. మైతాపూర్ గ్రామంలో బొమ్మెన నాగరాణి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజరెడ్డి, మాజీ ఎంపీటీసీ తలారి నాగమణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు రజాఖ్, గంగారెడ్డి, శేఖర్, కిషన్, విజయ్, హరీష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపి రాజరెడ్డి, మచ్చ శేఖర్, బాపురపు రాజీవ్, కొత్తపెల్లి గోపాల్, తలారి రాజేష్, కడకుంట్ల నరేష్, రాకేష్ నాయక్, బత్తిని నాగరాజు, రాజరెడ్డి, నాయకులు శివ, నవీన్ పాల్గొన్నారు.

‘స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి’


నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెగడపల్లి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : రాబోవు ఎన్నికలలో బీఆర్ఎస్ నాయకులంతా కలసికట్టుగా పని చేసి పార్టీ సత్తా చాటాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సుద్దపల్లిలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జండా ఎగురవేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ పార్టీ గత పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించడంతో పాటు ఏడాదిన్నర పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తిర్మని నర్సింహారెడ్డి, మాదారపు కరుణాకర్‌రావు, నరేందర్ రెడ్డి, గాజుల గంగాధర్, ఉప్పులంచ లక్ష్మణ్, బాలుసాని శ్రీనివాస్, రాజేశ్వర్ రావు, తిరుపతి, రమణారెడ్డి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

●వెల్గటూర్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్త పని చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంచంద్రం గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం మండలం లోని ముత్తునూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, నాయకులు పత్తిపాక వెంకటేష్, ముల్కాల గంగారాం, రామిల్ల సనీల్, మూగల సత్యం, తిరుపతి, శ్రీధర్, భాగ్య, రవి , సత్యం పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం కార్యవర్గానికి సన్మానం

రాయికల్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు బోగ రాజేశం, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, ఉపాధ్యక్షుడు దాసరి గంగాధర్, కోశాధికారి ఆడెపు నర్సయ్య, నాయకులు మోర రామ్మూర్తి, అనుమల్ల చంద్రతేజ, దాసరి శ్రీనివాస్, కట్టెకోల భాస్కర్, తాటిపాముల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ

కథలాపూర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం గ్రామీణ వికాసం కోసం అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలను వివరిస్తూ బీజేపీ నాయకులు సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. నరేంద్రమోదీ పాలన ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొంటూ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్ నియంతృత్వ పోకడలకు కొనసాగింపుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆరోపించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మంగళి మహేశ్, మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, గాందారి శ్రీనివాస్, కల్లెడ ప్రసాద్, చిలుక అశోక్ తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొడిమ్యాల, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని పూడూర్ వివేకానంద సెకండరీ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సాయంత్రం పూడూర్ గ్రామ శివారులోని ఒక గారెన్‌లో గార్డెన్‌లో జరిగింది. ఈ అపూర్వ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఒకరికొక్కరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్దులు నేర్పిన గురువులకు శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని అమ్మకపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న అరుగురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.17,350, ఏడు మొబైల్ ఫోన్స్, ఐదు బైకులు సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు. దాడిలో సీసీఎస్ ఎస్ఐ రాజు, కానిస్టేబుళ్లు రమేశ్, ఖాసీం, ఆకాష్,సాజిద్ పాల్గొన్నారు.

పాస్టర్స్ అసోసియేషన్ మండల కార్యవర్గం

కొడిమ్యాల, ఆగస్టు4(ఆంధ్రజ్యోతి): మండలపాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బొలుమల్ల జీవన్‌ఇండియాను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కొత్తూరి రత్నం, ప్రధానకార్యదర్శిగా బల్ల అబ్రహం, కోశాధికారిగా అహోరన్, సహాయ కార్యదర్శిగా ఏలీషా, కార్యవర్గ సభ్యులుగా స్టీఫెన్, జాన్ పాల్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడక్ కమిటీ సభ్యులు దయానంద్, ప్రభు, చరణ్, డేవిడ్ పాల్గొన్నారు.

ఐకేపీ ఏపీఎంగా మల్లేశం

కొడిమ్యాల, ఆగస్టు4(ఆంధ్రజ్యోతి): రాజన్నసిరిసిల్లా జిల్లా ఎల్లారెడ్డిపేట నుండి బదిలీపై వచ్చిన మల్లేశం నూతనఐకేపీ ఏపీఎంగా సోమవారం బాధ్యతలను స్వీకరించారు. కొంత కాలంగా ఇన్‌చార్జ్ ఏపీఎంగా అంకం పద్మ కొనసాగింది. బాధ్యతలు స్వీకరించిన ఏపీఎంకు పాలకవర్గ సభ్యులు, సీసీలు, వీవోఏలు శుభాకాంక్షలు తెలిపారు.

బీజేపీ కరపత్రాల పంపిణీ

మల్యాల, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): రాబోయో స్థానిక ఎన్నికల్లో బీజేపీని ఆశీర్వదించాలంటూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి కరపత్రాలను మండలంలోని మద్దుట్లలో సోమవారం ఆపార్టీ నాయకులు ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మద్దుట్లలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్రంలో మోదీ ప్రభుత్వం గత 11 సంవత్సరాల కాలంలో ప్రజలకు సుపరిపాలన అందించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో నీలం రవి, సంకుర్తి తిరుపతి, కెల్లెటి రమేశ్, గంగారెడ్డి, మల్లయ్య, రాంచంద్రం, చంద్రశేఖర్, శంకర్, మధు, రాకేశ్ పాల్గొన్నారు.

కొత్త దుకాణాలు లేనట్లేనా..!

(5వ పేజీ తరువాయి)

నవంబరు 30తో ముగియనుంది. దీంతో మళ్లీ టెండర్లు పిలిచేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలను సెప్టెంబరు నెలాఖరు నాటికి పూర్తి చేయాల్సి ఉంది. మరోవైపు ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలను నిర్వహించాల్సి ఉంది. ఒకవేళ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఆగస్టు, సెప్టెంబరు నెలల్లోనే మొదలైతే అందుకు కనీసంగా మూడు నెలల సమయం పట్టనుంది. ఆ సమయంలో దుకాణాల టెండర్లు నిర్వహణ ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. అందుకే గతంలో మాదిరిగానే టెండర్ల ప్రక్రియను ముందుగానే నిర్వహించాలని ఎక్సైజ్ శాఖ ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది.

●టెండర్ డిపాజిట్ సొమ్ము పెంపు..

గతంలో టెండర్‌లో పాల్గొనాలంటే దరఖాస్తుకు రూ.2 లక్షలు డీడీ చెల్లించాలనే నిబంధన ఉంది. ఈ డబ్బు తిరిగి రాదు. ప్రభుత్వానికే చెందుతుంది. అయితే ఈసారి దరఖాస్తుల ధరను మరింత పెంచి ప్రభుత్వం అదనపు ఆదాయం సమకూర్చుకునే పనిలో పడింది. దరఖాస్తు ఫారం ధరను రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచే అవకాశం ఉందని సంబంధిత శాఖ అధికారుల ద్వారా తెలిసింది.

రాజరాజేశ్వర స్వామి ఆలయంలో పల్లకీ సేవ


పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

పెగడపల్లి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పల్లకీ సేవ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొలిపాక సురేష్ కుటుంబ సభ్యులు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాంచంద్రం, శేఖర్, అర్చకులు గుండి శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు పహారాలో యూరియా పంపిణీ

కోరుట్ల రూరల్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల మండలం అయిలాపూర్‌లో యూరియా పంపిణీ విషయంలో కొద్దిరోజులుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం జరుగుతుండడంతో సోమవారం పోలీసు పహారాలో అధికారులు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు మధ్య రైతులకు యూరియా పంపిణీ చేశారు.

అనుమతులు లేకుండా నడుపుతున్న పాఠశాల సీజ్

జగిత్యాల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలోని అంగడి బజార్ సమీపంలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య పాఠశాలను సోమవారం జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ సీజ్ చేశారు. సంబంధిత పాఠశాలను ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని ఇటీవల ఓ విద్యార్థి సంఘం నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న సదరు పాఠశాలను సీజ్ చేసినట్లు ప్రకటించారు. అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమాలీక్, ప్రణయ్, రాంచంద్ర, అసిఫ్, నరేశ్, భరత్, శివ, సంజయ్, ప్రవీణ్, చరణ్‌లు కోరారు.

‘కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇళ్ల నిర్మాణం’

జగిత్యాలరూరల్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు ఇండ్లను నిర్మించి ఇస్తుందని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. రాష్ట్రం ఏర్పడ్డ గత దశాబ్దకాలం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గృహనిర్మాణ కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత రవాణా, 500 లకే గ్యాస్ సిలిండర్, లాంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వంపారదర్శకంగా అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం
-కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చే అర్జీల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యాపయంలో 43 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోరుతూ వివిధ ప్రాంతాలనుంచి ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి వచ్చిన ప్రజల పిర్యాదులపై సానుకూలంగా స్పందించాలని ఆదేశించారు.

పోకిరీలపై చర్య తీసుకోవాలి
-బీసీ హాస్టల్ విద్యార్థులు, జగిత్యాల

మేము జగిత్యాల పట్టణంలోని మిషన్ కాపొండ్ వెనుక గల బీసీ హాస్టల్‌లో చదువుతున్నాం. చర్చి కాంపౌండ్ వెనుక హాస్టల్ ఉండడం వల్ల తరచూ పోకిరీలు హాస్టల్‌కు వచ్చి చేయి చేసుకుంటున్నారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశాం. హాస్టల్‌కు తాము చదువుతున్న కళాశాలకు దూరంగా ఉండడం వలన ఇబ్బందులు పడుతున్నాం. హాస్టల్‌ను కళాశాల దగ్గరకు తరలించాలి.

మొక్కజొన్న పంట ధ్వంసం చేశారని ఫిర్యాదు

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాంచంపేట గ్రామ శివారులోని మొక్కజొన్న పంటను నాశనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పంట యజమాని రైతు తీగల మురళి కోరారు. ఆదివారం ఉద్దేశపూర్వకంగా పంటను నాశనం చేయడంతో పాటు కుటుంబ సభ్యులపై అట్రాసిటీ కేసు పెడతానని బెదిరించాడని తెడ్డు క్రాంతిపై మెట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ రాంచంద్రపేటలోని సర్వే నెం. 148, ఆలోని 24 గుంటల వ్యవసాయ భూమిని బండలింగాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద 23 సంవత్సరాల క్రితం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. భూమిని మా నాన్న అమ్మలేదని తెడ్డు క్రాంతి 10 నెలల క్రితం మొక్కజొన్న పంట వద్ద గొడవ పెట్టుకొని బెదిరింపులకు పాల్పడ్డాడని ఆరోపించాడు.

కేఎన్ఆర్ షాపింగ్ కాంప్లెక్స్ టెండర్

ధర్మపురి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలోని శ్రీ కాసుగంటి నారాయణరావు షాపింగ్ కాంప్లెక్స్‌లోని ఎనిమిది దుకాణాలు కిరాయి ఇచ్చుట కోసం వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టెండర్ లైసెన్స్ కాల పరిమితి 1-9-2025 నుండి 31-8-2028 వరకు మూడు సంవత్సరాలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 5 న ఉదయం 10-30 గంటల నుండి 18 మధ్యాహ్నం 2 గంటల వరకు ఆన్‌లైన్‌లో టెండర్ దాఖలు చేయాలని ఆయన కోరారు. సీల్డు కొటేషన్‌లో టెండర్ టెండర్ దాఖలు చేసే వ్యక్తులు ఈ నెల 6 న ఉదయం 10-30 గంటల నుండి 18 న మధ్యాహ్నం 3 గంటల వరకు సీల్డు టెండర్ పొందాలని ఆయన తెలిపారు. ఈ నెల 19 న ఉదయం 11 గంటల లోపుగా కార్యాలయంలో గల సీల్డు టెండర్ బాక్స్‌లో వేయాలని ఆయన కోరారు. ఈ నెల 19 న మధ్యాహ్నం 12 గంటల నుండి ఒక దాని తరువాత ఒకటి టెండర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. వివరాల కోసం 9849259289లో సంప్రదించాలని ఈవో శ్రీనివాస్ తెలిపారు.

‘గడి బురుజు స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి’

కోరుట్ల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : కోరుట్ల గడి బురుజ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుట్ల అఖిలపక్ష, ప్రజాసంఘాల నేతలు జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజవాణి కార్యక్రమంలో వినతిని అందించారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌ను కలిసి వినతిని ప్రజాసంఘాల, అఖిలపక్ష నేతలు అందించారు. ఈ కార్యక్రమంలో నేతలు పేట భాస్కర్, చెన్న విశ్వనాథం, చింత భూమేశ్వర్, ఎండి మౌలానా, భూపెల్లి నగేష్, సుతారి రాములు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి

మల్లాపూర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరుద్దరించాలని బీజేపీ ప్రధాన కార్యదర్శి కాంతయ్యచారి డిమాండ్ చేశారు. సోమవారం గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహాలక్ష్మి పేరుతో ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణమని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వాల్గొండ, సంగంశ్రీరాంపూర్, కొత్తధాంరాజుపల్లి, పాతదాం రాజుపల్లి గ్రామాల ఆడబిడ్డలకు వర్తించడం లేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం గ్రామీణ ప్రాంతాల మహిళలకు వర్తించదాని ప్రభుత్వాని ప్రశ్నించారు. వాల్గొండ రూట్‌లో బస్సు ప్రయాణం లేక గ్రామస్థులు నడుచుకుంటు, ఆటోలా పాతదాం రాజుపల్లి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ బస్సును గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగ కరంగా ఐదు ట్రిప్పులు వాల్గొండ గ్రామం వరకు మెట్‌పల్లి డీపీ నుంచి నడిపించాలని కోరారు. లేని యెడల బీజేపీ పార్టీ తరుపున నిరసన కార్యక్రమాలు చేపట్టతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బద్దం శ్రీనివాస్‌రెడ్డి, గజ్జి శ్రీనివాస్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీలో అవకతవకలపై ఫిర్యాదు

కొడిమ్యాల, ఆగస్టు4(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన గుడిపెల్లి రాజుకు సీఎంఆర్ఎఫ్ కింద గత అక్టోబరు 10న 34 వేల రూపాయల విలువైన చెక్కు మంజూరు కాగా ఇవ్వకుండా గత జూలై నెలలో బాధితునికి చెక్కు డబ్బులు ఇచ్చారని మండల బీఆర్ఎస్ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ నగదును వాడుకున్న వారిపై పోలీస్ అధికారులకు పిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. బాధితునికి చెక్కును వచ్చిన వెంటనే ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదు కోరినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో అవకతవకలకు చోటు లేకుండా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పిర్యాదులో పెర్కొన్నట్లు తెలిపారు. స్పందించిన కలెక్టర్ వారం రోజుల్లో ఈ విషయంపై సమగ్ర సమాచారం అందించాలని సంబంధిత ఆదేశం చినట్లు మండల బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

కరపత్రం ఆవిష్కరణ

మెట్‌పల్లిటౌన్, ఆగస్టు4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో రక్ష బంధన్ మహోత్సవంను ఈనెల 6న నిర్వహించనున్నట్లు తెలిపారు. మహోత్సవానికి సంబంధించిన కరపత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మురళి, టీచర్‌లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన


రామాజీపేటలో చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

పెగడపల్లి, ఆగస్టు4 (ఆంధ్రజ్యోతి): పెగడపల్లి మండలంలోని కీచులాటపల్లి, ఎల్లాపూర్, మద్దులపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో సోమవారం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. తల్లి పాల వారోత్సవాలలో బాగంగా ఆయా అంగన్‌వాడీ కేంద్రాలలో సూపర్‌వైజర్లు సుభద్ర, మహేశ్వరిలు పాల్గొని తల్లి పాల ఆవశ్యకత, పుట్టిన బిడ్డకు డబ్బా పాల కంటే తల్లి పాలతో లాభాలు గూర్చి వివరించారు. రెండు సంవత్సరాల పిల్లలకు ఆహారం తినిపించే పద్ధతులు, శుభ్రత గూర్చి వివరించారు. కార్యక్రమాలలో పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్లు శోభ, శైలజ, రజిత, సంధ్య, లక్ష్మి, పద్మ, ఆయాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

●రాయికల్: ముర్రు పాలు అప్పుడే పుట్టిన బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు సువర్ణ, పద్మావతిలు అన్నారు. మండలంలోని ఇటిక్యాల, రామాజీపేట, అలూరు గ్రామాల్లో సోమవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎద్దండి అనురాధ, అంతడుపుల రమ్య, ఆయా లావణ్య, కవిత, రఫియా, లావణ్య, ఆశ కార్యకర్త లత, మమత పాల్గొన్నారు.

●కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాల, సిరికొండ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు స్రవంతి, షైమదీబేగం చిన్నారులకు అన్నప్రాసన చేశారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే బలవర్ధకమైన అహారం గురించి వారి తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు పంపిణీ చేసే పౌష్టికాహారం గురించి చెప్పారు. ఈ కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు వరలక్ష్మీ, వనిత, ప్రతిభ, సోమలత, సునంద, సువర్ణ, హెల్త్ సూపర్‌వైజర్లు సుగుణ, మమత తదితరులు ఉన్నారు.

దుబ్బరాజన్న ఆలయంలో శ్రావణ పూజలు


దుబ్బరాజన్న ఆలయంలో భక్తుల సందడి

సారంగాపూర్, ఆగస్టు4 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బరాజన్న ఆలయంలో శ్రావణ మాసం రెండవ సోమవారం సందర్భంగా శ్రావణ శక్షభ సంతరించుకుంది. ఉదయం నుండే భక్తులు పెద్ద ఎత్తున్న ఆలయానికి పోటెత్తారు. క్యూలైన్‌లో నిలబడి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అభిషేకాలు, కోడె మొక్కులు, నిలువెత్తు బంగారం, కుంపటి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండ ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ సబ్యులు సేవ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అనూష, ఆలయ కమిటీ సబ్యులు కోండ్ర రాంచందర్‌రెడ్డి, వాసం శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏపీఎం బాధ్యతల స్వీకరణ

పెగడపల్లి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : పెగడపల్లి మండల ఏపీఎంగా ఎ.రవివర్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ గత పదేండ్లుగా ఏపీఎంగా పనిచేసిన సమత కోరుట్లకు బదిలీపై వెల్లగా రవివర్మను నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రవివర్మ సోమవారం విధుల్లో చేరారు. బాధ్యతలు స్వీకరించిన రవివర్మను మండల సెర్ప్‌ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

ఐఐటీ కోర్సుకు ఎంపిక

కోరుట్ల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ప్రభుత్వ జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు మద్రాస్ ఐఐటీ ఆన్‌లైన్ కంప్యూటర్ కోర్సుకు ఎంపికైనట్లు పాఠశాల ఇంచార్జు ప్రధానోపాధ్యాయుడు చౌల లక్ష్మీనారాయణ సోమవారం తెలిపారు. పాఠశాలస్థాయి విద్యార్థులకు ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దాలను ఉద్ధేశంతో మద్రాస్ ఐఐటీ సహకారంతో 8 వారాల పాటు ఆన్‌లైన్ స్కూల్ కనెక్ట్ పేరుతో కంప్యూటర్ కోర్సులు పాఠశాల ఉపాధ్యాయలు అందిస్తున్నారు. పాఠశాల నుండి 12మంది విద్యార్థులు ఎంపికకాగా 11మంది విద్యార్థులు డాటాసైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఒకరు వెడ్ అర్కిటెక్చర్ డిజైనింగ్ విభాగాలలో శిక్షణకు ఎంపికయినట్లు తెలిపారు. సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌గా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాలు చందా నాగరాజును నామినెట్ చేయ్యడం జరిగినట్లు ఉపాధ్యాయలు తెలిపారు. ఎంపికయిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయలు అభినందించారు.

ఆర్థిక సహాయం

మల్యాల, ఆగస్టు4(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముత్యం పేటకు చెందిన బూస అంజయ్య దుబాయిలో గుండె పోటుతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులకు స్థానిక నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు మృతుని భార్యకు రూ.5వేలు అందించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు కుక్కల మధు, బాలే వంశీ, చెట్‌పల్లి చక్రధర్, యాల్ల అనిల్, కడువ మనోజ్, నేరెళ్ల శేఖర్, మంద మల్లేశం పాల్గొన్నారు.